**L V Prasad Eye Institute**

# నేత్రదాన ప్రతిజ్ఞ తీసుకోవాలని ప్రజలను కోరుతున్న ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ

*నేత్రదాన పక్షోత్సవం ఆగస్ట్ 25-సెప్టెంబర్ 8 సమయంలో*

*అవగాహనా కార్యక్రమాల శృంఖలను ఎల్విపిఇఐ నిర్వహిస్తున్నది*

**ఎల్విపిఇఐ-నేత్రదాన హెల్ప్ లైన్: 040-6810 2514/ 9849545822**

పత్రికా ప్రకటన

**హైదరాబాద్:** నేత్రదాన ప్రాధాన్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించడానికి మరియు మరణానంతరం నేత్రదానానికి ప్రజలు ప్రతిజ్ఞ చేసేటట్లు ప్రేరణ కలిగించడానికి ప్రతి సంవత్సరం ఆగస్ట్ 25 నుంచి సెప్టెంబర్ 8వరకూ జాతీయ నేత్రదాన పక్షోత్సవం జరపబడుతుంది. సంవత్సరమంతా, ముఖ్యంగా ఈ పక్షంలో, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) తన వ్యవస్థ కేంద్రాలలో అంతటా ప్రజలలో నేత్రదానంపట్ల అవగాహన పెంచడానికి కార్యక్రమాల శృంఖలను నిర్వహిస్తున్నది. నేత్రనిధి వివిధ అంశాలపై నేత్ర సంరక్షణా సిబ్బందికి విద్యా కార్యక్రమాలుకూడా నిర్వహిస్తారు. కార్నియా అంధత్వాన్ని పరిష్కరించడంలో నాణ్యమైన కార్నియా టిష్యూల లభ్యత అడ్డంకి ఉండకుండా చూసుకోవడమే లక్ష్యం.

భారతదేశంలో అంధత్వానికి కార్నియా వ్యాధి ఒక ముఖ్య కారణం. భారతదేశంలోని 10 మిలియన్ల అంధులలో 2 మిలియన్లకు పైగా భారతీయులు కార్నియా అంధత్వంతో ప్రభావితులయినవారు – అందులో 60% మంది 12 ఏళ్లలోపువారు. కంటి కార్నియా కాంతినిరోధకమవడం కార్నియా వ్యాధి, గాయం లేదా ఇన్ఫెక్షన్ కారణంగా కావచ్చు. అపారదర్శక కార్నియా ఉన్న వ్యక్తి చూడలేరు. ఈ స్థితిని కార్నియా అంధత్వం అంటారు. కార్నియా అంధత్వ పరిమాణం చాలా పెద్దది మరియు దేశంపై దాని ప్రతికూల ప్రభావం మరింత పెద్దది.

కార్నియా అంధత్వానికి కార్నియా మార్పిడి మాత్రమే తెలిసిన చికిత్స. ఇది వ్యక్తులు తమ మరణానంతరం ఆరోగ్యకరమైన కార్నియాలు దానం చేయడంద్వారా సాధ్యమవుతుంది. ప్రజలు తమ కళ్ళను దానంచేయకపోవడానికి కారణం అవగాహన లోపం, నేత్రదాన సంబంధితమైనఅపోహలు మరియు భయాలు. భారతదేశంలో ప్రస్తుత కార్నియా సేకరణ కార్నియా మార్పిడి శస్త్రచికిత్స అవసరమైన రోగులలో కేవలం నాలుగింట ఒకవంతుమందికి మాత్రమే తీర్చగలుగుతున్నది.

"ప్రజలను ముందుకు వచ్చి, నేత్రదానానికి ప్రతిజ్ఞ చేయమని మేము కోరుతున్నాము. ప్రతిజ్ఞ తీసుకున్న వ్యక్తి నేత్రదానం చేస్తాననే తన ప్రతిజ్ఞను మరియు నిశ్చయాన్ని తన కుటుంబ సభ్యులతో పంచుకోవడం మరియు తన మరణానంతరం దానికి అమలుపరచమని వారిని కోరడంకూడా అంతే ముఖ్యం. నేత్రదానం వ్యక్తి మరణం తరువాత జరుగుతుంది మరియు వారి కుటుంబసభ్యుల సమ్మతి అవసరం ఉంటుంది. కళ్ళను దానం చేయడంద్వారా మనం

LVPEI
So that all may see
L V Prasad Eye Institute

చూడలేని మరొకరికి చూపుని బహుమతిగా ఇవ్వగలుగుతాము, మరియు మరణించిన వ్యక్తి జ్ఞాపకాన్ని సజీవంగా ఉంచగలుగుతాము," అన్నారు **డా సునీత చౌరాసియా, మెడికల్ డైరెక్టర్ – రామాయమ్మ అంతర్జాతీయ నేత్రనిధి, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ.**

**ఎల్విపిఇఐ నేత్రనిధి వ్యవస్థ: ఎల్విపిఇఐ హైదరాబాదులోని రామాయమ్మ అంతర్జాతీయ నేత్రనిధి** భారతదేశంలో చూపు పునరుద్ధరించే కార్నియాలను అందించే అతిపెద్ద సంస్థ. ఇది కార్నియా మార్పిడికోసం వేచియుండే సమయాన్ని తగ్గించడంలో గణనీయంగా ప్రభావితం చేసింది. అదనంగా ఎల్విపిఇఐకి భుబనేశ్వర్, విశాఖపట్నం మరియు విజయవాడ ప్రాంగణాలలో కూడా నేత్రనిధులు ఉన్నాయి.

ఎల్విపిఇఐ వ్యవస్థలో కార్నియా మార్పిడులు చేయడానికి కార్నియాలను ఉపయోగించడానికి అదనంగా, ఎల్విపిఇఐ వ్యవస్థ వెలుపలి సర్జన్లకుకూడా సంస్థ కార్నియాలను పంపిణీ చేస్తుంది. గత సంవత్సరంలో భారతదేశంలో దృష్టి పునరుద్ధరించే కార్నియా మార్పిడి శస్త్రచికిత్సలకు పంపిణీచేసిన కార్నియాలలో 40% ఎల్విపిఇఐ వ్యవస్థ నేత్రనిధులు అందజేసాయి.

ఎల్విపిఇఐలో కార్నియా సేకరణ మరణించినవారి కుటుంబాలచే స్వచ్ఛందంగా విరాళాలు, భాగస్వామ్య కేంద్రాలు మరియు హాస్పిటల్ కార్నియా రిట్రీవల్ ప్రోగ్రాం (హెచ్సిఆర్పి) ద్వారా జరుగుతుంది. భాగస్వామ్య ఆసుపత్రుల సహకారం, మరియు నేత్రనిధులనుంచి గ్రీఫ్ కౌన్సిలర్లు మరియు కార్నియా సేకరణలో శిక్షణపొందిన టెక్నీషియన్ల ఒక అంకితమైన బృందం నేత్రదానానికి అవసరం. హెచ్సిఆర్పిలో మల్టీ-డిసిప్లినరీ ఆసుపత్రులలో ఒక నేత్రదాన కౌన్సిలరు ఉంచబడతారు మరియు మృతుల కుటుంబాన్ని నేత్రదానంకొరకు సంప్రదిస్తారు. కౌన్సిలర్ నేత్రదానానికి మరణించినవారి అర్హతను వైద్య ప్రాతిపదికన పరీక్షించి, నేత్రదానానికి మృతుడి కుటుంబాన్ని సంప్రదించి, వారిని ప్రేరేపిస్తారు.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్ధ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 260+ కేంద్రాలున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాలనుంచి నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్విపిఇఐ ఐదు-శ్రేణుల 'నేత్ర ఆరోగ్య పిరమిడ్' నమూనా ఉన్నతమైన నాణ్యతగల మరియు సమగ్రమైన – నివారణ, చికిత్స మరియు పునరావాసం – నేత్ర

సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 41 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.